కథ

# ధైర్యం

''నాన్నగారూ!

అన్నయ్య తిండి తినడం ానేశాడు. చాలా పరధ్యానంగా ఉంటు న్నాడు. పిచ్చివాడిలా తం ారయ్యాడు. అమ్మని చూస్తే చాలా భయం వేస్తోంది. నన్ను ఒ , క్షణం కూడా వదలడం లేదు. ఎప్పుడూ ఎంసెట్, ఎంసెట్ అంటూ ున్ను నిద్రపోనివ్వడం లేదు. మీరు వెంటనే రావలసినది'' అంటూ మా ాన్నవాడు రవి లెటర్ రాశాడు.

మా అసిస్టెంట్‌కి అన్నీ అప్పచెప్పి వె ునే బస్ ఎక్కేశాను.

నా మనసు ఇలాగ అవడానికి అను ాలించిన కారణాలను వెదకసాగింది.

రాజా, అంటే మా పెద్దబ్బాయి, తెల నవాడే. కానీ మా వర్ధని 'అతి జాగ్రత్త' ః ఇలా గైంది...అనుకుంటూ వుంటే నా మన గతం వైపు పరుగులు పెట్టింది.

అది వాడు టెన్త్‌లో ఉండగానన కుంటా. 'బొంకుల దిబ్బ' మీద కూరు కొంటుండగా వాడి హెడ్ మాస్టరుగా కనిపించారు.

''నమస్కారం సార్!'' అన్నాను.

''ఓహోహో మీరా, రామారా గారూ! మీ అబ్బాయి రాజాకి మం క్రియేటివిటీ, ఒరిజినాలిటీ ఉన్నాయి. టీ మీద మంచి కవిత రాశాడు. మేగజైన్‌లో వేశాము. వాడు నా స్టూడెంట్ అని చెప్పు కోవడానికి చాలా గర్వంగా ఉంది. వ ్రలోకి వస్తాడు. మీరు చాలా అదృష్టవంతులు ు ను'' అంటూ వెళ్లిపోయారాయన.

ఎంతో ఉత్సాహంగా ఇల్లు చేరాను ఆ ాగజై నేదో చూద్దామని.

కానీ ఇంటికి వచ్చేసరికి వీరావేశంతో ాగజైన్ చింపి ముక్కలు చేస్తున్న వర్ధని కనిపిం ంది. ''ఇంకోసారి ఇలాంటి పిచ్చి కవితలు ా ావో చంపేస్తాను'' అని వర్ధని కేకలు పెడుతుం తల దించుకుని కూర్చున్నాడు రాజా.

వాడిని బయటకి పంపేసి ''ఏ ంది నీకు?...వాడి ఎఛీవ్‌మెంటు చూసి ఎంత మ ్రకు న్నారో తెలుసా వాళ్ల హెడ్ మాస్టరుగారు. ాతో ఆనందించాల్సిందిపోయి...''

''ఆపండి...బొమ్మలేసుకోవడం, కవి ్రలు గిలకడం మత్తు మందులాంటివి. ఆ ధ ్రలో పడితే చదువుమీద దృష్టి ఎలా వస్తుంది?.. ాదు కని కాస్త కఠినంగా మాట్లాడాను గానీ... అని వర్ధని అంటూంటే ఏమీ మాట్లాడలేకపోయ ను నేను.

నేనో ఎలిమెంటరీ స్కూలు టీచర్ని. . ్క వగా పల్లెలలోనే ఉండాల్సి వచ్చింది. అం ని 'విజయనగరం'లోనే కాపురం పెట్టింది ి ని. డబ్బుకి ఎటా మొటీ అవుతూంటే, తానూ ఓ చిన్న కాన్వెంటులో అయిదు వందలకి చేరింది కూడా.

రాజా ఇంటర్‌కి వచ్చాడు.

''కాలేజీలో క్లాసులే సరిగ్గా అవవు...' అంటూ ట్యూషన్లు దండిగా పెట్టించే సింది.

రాత్రి పది దాకా పిల్లలిద్దరి ముందూ ఏదో పత్రిక పెట్టుకుని 'పోలీసు డ్యూటీ' చేసేది. రాత్రి పదయ్యాక పిల్లలకి తిండి పెడుతూంటే నా మనస్సు కలుక్కుమనేది.

ఆ రాత్రి అదే అన్నాను ఆమెతో.

''ఇదిగో. అందుకే మీకూ, నాకూ అంతగా చదువు అంటనిది. నలుగుర్లోంచి వచ్చిన వాళ్లం కనుక మన గురించి ఎవరూ శ్రద్ధ పట్టలేదు. మనకి అలాగ కాదుకదా. ఇద్దరూ మగపిల్లలే. వీళ్లని మనం శ్రద్ధగా పెంచితే ఒకడు ఇంజనీరు, మరొకడు డాక్టరూ అవుతారు..'' అంది.

నిజం చెప్పొద్దూ, నాకూ అది నిజమేననిపిం చింది.

ఇంటరు పరీక్షలైనాయి.

ఎంసెట్ క్రాష్‌కోర్సుకి రాజాని వైజాగ్‌లో చేర్చి, వాడికోసం ఒక రూం తీసుకుని ఉండిపో యింది వర్ధని, వాడికి వండి పెట్టే మిషమీద.

పరీక్ష రెండ్రోజులుందనగా వెళ్లాను నేను, పిల్లాడెలా చదువుతున్నాడో చూద్దామని.

రాత్రి పదిన్నర అయింది. నేను వెళ్లేటప్పటికి ఏదో లెక్చరు దంచుతోంది వర్ధని.

''ఏమిటి నాన్నా యిదీ... అప్పుడే నిద్దరా? ముఖం కడుక్కునిరా...లే...టీ కలపనా? పక్క వాటాలో ఉన్న బాబు చూడు, ఇంకా చదువుకుం టున్నాడు'' అని వర్ధని అంటూంటే, జాలిగా చూశాడు వాడు.

''వాడితో వీడికి పోటీ ఏమిటి వర్ధనీ, ఎవరిశక్తి వారిది. పొద్దున లేస్తాడులే . ఫ్రెష్‌గా వుంటుంది. వాణ్ణింక వదిలెయ్'' అన్నాను నేను.

''ఏమిటీ మీ ఉద్దేశం? వాడేవన్నా నాకు శత్రువా? ఏదో వాడి మంచి కోసమే....'' అంటూ వలవలా ఏడ్చేసింది వర్ధని.

నేనింకేమీ మాట్లాడలేదు.

పరీక్ష అయింది.

రిజల్టు వచ్చేయి.

పద్ధెనిమిది వేలు వచ్చింది. రాజా మాట ఎలా గున్నా, వర్ధని మాత్రం మంచం పట్టేసింది. నాకే చాలా జాలివేసింది.

''పోనీ, పెయిడ్ సీటులో జాయిన్ చేద్దామా?'' అన్నాను ఆమెని అనునయిస్తూ.

గభాలున లేచి కూర్చుంది ఆమె.

''అంటే, మీ దగ్గర కనీసం నలభై వేల పైనే ఉండి ఉంటుంది'' అంది ఆసక్తిగా.

''పెళ్లయిన దగ్గర్నుంచీ నీకు గాజులు చేయిద్దామని బుద్ధి పుట్టి, అప్పుడూ, అప్పుడూ కొద్దికొద్దిగా దాచాను'' నసి గాను.

''పోనీ లెండి. నాకిప్పుడు గాజులు లేక పోతే యేమీ నష్టం లేదు గానీ, పోనీ పెయిడ్ సీటులో జాయిన్ చేద్దామంటే, ఈ ఏడాది 'ఇది' వుందని కట్టినా, మరో మూడేళ్లు చదువు వుంది కదా... ఎక్కడి నుంచి తెస్తాం. అందుకనీ.. అందుకనీ లాంగ్‌టర్మ్ కోచింగుకి ఎక్కడకేనా పంపిద్దామా? మన అదృష్టం బాగుంటే వచ్చే ఏడు మెరిట్ సీటు రావచ్చు. ఏమంటారు?'' అంది.

నేనేమీ మాట్లాడలేదు..

ఆమెకి ఇంకా ఆ పిచ్చి వదలనందుకు ఆశ్చర్యం వేసింది నాకు.

''ఇక్కడుంటే, ఈ బొంకుల దిబ్బనీ, గంట స్థంబాన్నీ రోజు కొసారైనా, చూసి రాందే నిద్దర పట్టదు వీడికి. ఈ ఊళ్ళో వుంటే వీడు బాగుప డడు'' అంది.

ఆమె 'అన్నదీ' అంటే, చేసి తీరిందన్న మాటే.

ఇంక తప్పేదేమున్నది? వాడిని వైజాగ్‌లో లాంగ్‌టర్మ్ కోచింగ్‌కి పెట్టింది.

ఓ ఏడాది మెల్లిగా గడిచింది.

మళ్లీ పరీక్ష అయింది.

ఈసారి పేపరు చాలా బాగుందిట. మావాడు బాగానే రాశానన్నాడు.

చాలా ధైర్యంగా ఉన్న వర్ధని, మావాడికి డిగ్రీకి అప్లికేషన్ పెట్టించలేదు, నేను చెప్తున్నా విన కుండా.

రిజల్టు వచ్చిన రోజు మరో షాకు!

మా వాడికి ఇరవై వేలపైనే వచ్చింది ర్యాంకు.

''మన వాడికి ఎక్కడో అక్కడ సీటు రాకపోతుందంటారా, మన వూళ్లో గానీ, రాజాంలోగానీ,...'' బీపీ పెరిగిపోతుండగా అంది వర్ధని.

ఎందుకోగానీ, రాజు ఏమీ మాట్లాడలేదు.

పెయిడ్ సీటులో జాయిన్ చేద్దామంటే, మొదటి సారికైనా, నా దగ్గర డబ్బు లేదు.

కాలేజీలో డిగ్రీలోనన్నా జాయిన్ చేద్దామంటే అప్లికేషన్ పెట్టలేదు.

మావాడి మామూలు ఫ్రెండ్స్ అంతా డిగ్రీ సెకండ్ ఇయర్‌లోకి వచ్చారు. వీడితో కోచింగుకి వెళ్లిన వాళ్లలో కొందరికి మంచి ర్యాంకు రావడం వల్ల సీటు వచ్చింది. ఇంకా మా వాడి ర్యాంకు దాకా కౌన్సిలింగ్‌కి పిలవలేదు. డబ్బుగలవాళ్లు తమిళనాడూ, కర్నాటకకి వెళ్ళిపోయేరు.

వాడి పరిస్థితి చాలా జాలే కలిగించింది.

''ఏం ఫరవాలేదు నాన్నా. అనవసరంగా వర్రీ కాకు, ప్రైవేటుగా డిగ్రీలో జాయిన్ అవుదువుగాని, ప్రైవేటుగా లేపోతే కరస్పాండెన్స్ కోర్సులో చేరుదువుగాని, ఈ కౌన్సిలింగ్ అయాక ఆలోచించుకుందాం'' అని బుజ్జగించి చెప్పి శలవు అయిపోవడంతో బస్ ఎక్కక తప్పలేదు, రవిగాడికి ఇంటి బాధ్యత అప్పచెప్పి.

ఇంతలో మళ్లీ ఈ ఉత్తరం.

పెద్ద కుదుపుతో బస్ అగింది.

గబగబా బేగ్ భుజానికి తగిలించుకుని గి, రిక్షా మీద యిల్లు చేరాను.

ఇంట్లోకి అడుగు పెడుతుండగా '' న్న య్యకి సీటు వస్తుందంటావా?.. వీడితో ె న రమేష్‌కి వచ్చింది. సతీష్‌కి వచ్చింది. ఇ ల్లో కూర్చుని చదువుకున్న రాంబాబుకి క ా వచ్చింది. దానికీ 'గీత' ఉండాలి. సరేలే.. అద తా ఎందుకు గానీ, నాయనా! రవీ నువ్వైనా ఁ గా చదువు నాన్నా, నువ్వు డాక్టరువి కావ '' అంటున్న వర్ధని మాటలు వింటుంటే అర ి లి మంట నెత్తికెక్కింది నాకు.

''నోర్మొయ్యి.. ఇంక వీడిని పట్టించా ా! నీకు మొదటి నుంచీ చెప్తూనే వున్నాను. ల బుర్ర తినెయ్యకని... విన్నావుకాదు.'' అని సి



రాను.

''ఇంత ప్రోత్సాహమిస్తుంటే, ఇదా మీరు నాకిచ్చే ....'' దీనంగా అంది వర్ధని. ఆమె గొంతు బాధతో వణికింది.

''ఆ ప్రోత్సాహానికి తోడు, వాడి మనసు చెదిరిపోయేంత టెన్షన్ నింపావు వాడి బుర్రలో. వాడి మానాన, వాడిని చదువుకోనిస్తే వాడికింకా మంచి ర్యాంకు వచ్చుండేది. అవకాశాలనిబట్టే ఆశలు పెంచుకోవాలి. ఇంత ఆశ వాడి నిండా నింపిన నువ్వు. ఓటమిని తట్టుకునే స్వాంతన ఎక్కడ ఇస్తున్నావు? నువ్వే ప్రతి ఏడాదీ యిలాగ మంచం పట్టేస్తూ వుంటే , వాడికి ధైర్యం ఎవరు చెబుతారు? ...నన్నా మాట్లాడనీయవు.

చూడు వర్ధనీ! మనిషి ఎదగాలంటే 'ధ్యేయం' చాలా ముఖ్యం. కానీ ఏ పరిస్థితిలోనైనా దానిని సాధించలేకపోతే ఓటమిని తట్టుకునే మనో స్థైర్యం కావాలి. దానిని. రాజుకి అందియ్యవలసిన బాధ్యత మన మీద వుంది. ప్రపంచంలో ఇంజనీర్లు, డాక్టర్లేనా మనుషులంటే? ఇంక రవి విషయంలో 'ఎంసెట్' అన్నావో యేం చేస్తానో నాకే తెలియదు. వాడికి ఇంట్రెస్టూ, యోగం ఉంటే, పోటీకి తట్టుకుని మంచి ర్యాంకు వాడే తెచ్చుకుంటాడు. లేదా నష్టమేమీ లేదులే... ఒకసారి డాక్టరు దగ్గరకి పోయి వద్దాం. నడు'' అని, ఓ మూల మాసిపోయిన గుడ్డల మూటలాగా పడివున్న రాజుని ''లే నాన్నా...'' అంటూంటే, బల్లిలా నన్ను వాటేసుకున్నాడు రాజు.

రవి ఆటో తెచ్చాడు. ఇద్దరినీ ఆటో ఎక్కించాను.

దారిలో ''డాక్టరుగారుగానీ సైకియాట్రిస్టుకి చూపించమంటే తట్టుకోగలనా?'' అనుకుంటూంటే నామీద నాకే జాలేసింది.

★

**ఉపద్రష్ట కృష్ణప్రియ**